# 'ఒక్క మనిషి నవ్వడేం?'

విహారి & శాలివాహన

"ఈ ఉత్తరం మీది, నాసీటు కేం సంబంధంలేదు"

తలెత్తి చూసేను.

అప్పటికప్పుడే ఉత్తరాన్ని నా టేబుల్‌మీద పడేసి వెనక్కి తిరిగేడు రామ్మూర్తి.

లెటర్ తీసుకుని చదివేను. "రామ్మూర్తిగారూ"—పిల్చేను.

రామ్మూర్తి బూట్లు టకటకలాడించుకుంటూ నా దగ్గరసా వచ్చేడు. ఏవిటన్నట్లు నొసలు చిట్లించేడు. దట్టంగా మొహానికి పట్టించిన పౌడరు అతని నుదుట ఒకచోట చారగా ఏర్పడింది. రామ్మూర్తిని అలా చూడటం నాక్కొంచెం కష్టం కలిగిస్తుంది. దీనికి ఇంకోకారణం కూడా వుంది. అతను వస్తుతహా స్థూలకాయుడు. ప్రత్యేకించి మెడకండరాలు భుజాలమీద అటూ ఇటూ వెన్నముద్దలు నిలిపినట్లుంటాయి. అతను మొహం చిట్లించినప్పుడు ఈ వెన్నముద్దలు పైకీ కిందికీ కదుల్తుంటే—చూడటానికి అదోలా వుంటుంది నాకు. అందుకని వెంటనే చూపులు మరల్చుకున్నాను.

"ఏవిటి ?" అతనడిగేడు. అడిగేడనేకంటే గద్దించాడంటేనే బాగుంటుంది.

"ఈ ఉత్తరంలో మీ సీటుకు సంబంధించిన విషయం కూడా వుంది"— చెప్పేను.

"చూశాను. కానీ, అది రెండో పేరాలో వుంది. ముందు మీకు సంబంధించిన సబ్జెక్టు వుంది కనుక మీరే పూర్తిగా జవాబివ్వాలి."

నా కెందుకో ఒళ్లు మండింది. "ఏం—అలా ఎక్కడన్నా రాసి పెట్టారా ?"

"అఖ్కర్లేదు నే చెప్తున్నానుగా, చూడండి. అదిక్కడి ఆచారం" తలబిరుసుగా సమాధానం చెప్పి వెళ్లిపోయాడు.

అతను సీట్లో కూర్చుంటూ వుండగా అతనికేసి చూసేను. చిరాగ్గా మొహం పెట్టి, ఏదో గొణుక్కుంటూ నావైపు అదోలా చూస్తున్నాడతను.

రామ్మూర్తంటే నా కిందుకే కోపం. ఎప్పుడూ చిరచిరలాడుతూ, మొహం నరాలన్నీ ఉబ్బరించుకుంటూ బిగదీసుకుపోతూ వుంటాడు. అతను ఆఫీసులో చూపే 'డిస్పోజల్స్' అన్నీ ఈ బాపతే. ఆఫీసుటైమ్‌లో అతనుచేసే ముఖ్యమైన పని వేరే ఇంకొకటుంది మరి. పదో తరగతి పుస్తకాలు శ్రద్ధగా చదువుకుంటూ వుంటాడతను అహ్హాహా— అతనా పరీక్షకేం వెళ్లటంలేదు. వారు తమ ఇరవై రెండవ ఏటనే (టూ ఎర్లీయిన్ లైఫ్ !) బి. ఏ. పరీక్ష పాస్ చేసివున్నారు. ఇంటిదగ్గిర రామ్మూర్తికో దుకాణంవుంది. అందులో వున్న సరుకులన్నీ 'ముడి' పదార్థాలు. వాటిని బాగుచేసి ఇంచక్కా వన్నె తెచ్చి దినపత్రికల్లో నెంబర్ల రూపేణా మెరిసి పోయేందుకు కృషి చేయటం రామ్మూర్తి 'హాబీ !' ఈ 'హాబీ' అంటే అతనికి చాలా ఇష్టంవూ, శ్రద్ధానూ. అవును మరి, అసలుకంటే వడ్డీ ముఖ్యంవూ, ముద్దూ కాదుటండీ !

అతనిచ్చి వెళ్లిన లెటర్‌ని పూర్తిగా చదువుదామని తీసేను.

"సత్యం—నిన్ను మేనేజర్ పిలుస్తున్నాడు." కొట్టొచ్చినట్లు చెప్పి తన సీట్లో కూర్చున్నాడు బాబ్జీ. అతని సీటు నా ప్రక్కనే.

బాబ్జీ మొహంలోకి చూసేను పరీక్ష హాల్లో కాపీ కొడ్తూ పట్టుపడ్డ విద్యార్థి మొహంలా వుంది. "ఎందుకో" యథాలాపంగా అన్నాను.

"సోదడుగు తెలుస్తుంది" బాబ్జీ టేబుల్ సొరుగు టక్కుమన్నది.

"హోరి నీకోపం తగలడ. మేనేజర్ తిట్టినంత సేపూ ' యస్‌సర్, యస్ సర్' అంటూ నిలబడి, బయటి కొచ్చివేసవికాలపు ఎండలా మిటమిటలాడ్తావేరా నా చిట్టి తండ్రీ !"

బాబ్జీకి అధికారులంటే విపరీతమైన కసి. వాళ్లంతా సంఘ విద్రోహులనీ, ధనాంధకారులనీ వేలకువేలు ప్రజా ధనాన్ని తెగతింటున్న ద్రోహులనీ ఘట్టినమ్మకం. పొట్టి పంతకం ఎక్కడ పెట్టాలో, పొడుగు సంతకం ఎక్కడ పెట్టాలో తెలీని 'బచ్చా' గాళ్లంతా—తనలాంటి 'జీనియస్'కి 'బాస్' లౌతున్నారనికోపం. అతనికున్న ఈ అభిప్రాయాలన్నిటితో నాకేం పేచీలేదు. కాకుంటే 'పిటీ' ఏవిటంటే ఇంగ్లీషు భాషకు 'ఆర్టికల్స్' ఉన్నాయనే సత్యం ఇవాల్టికీ బాబ్జీకి తెలీదు. దీనికి తార్కాణం అతను రాసే ప్రతివాక్యంవూను. మరో విచారకరమైన విషయం—బాబ్జీ భార్యకు పది సైకిల్ రిక్షాలున్నాయి. అవన్నీ అద్దెకిచ్చేవే. వాటి డ్రైవర్లు తరచుగా సమ్మె చేస్తూవుంటారు— రోజు అద్దెరేటు తగ్గించమని !

"అయ్యగారు రమ్మంటుంటే పోరేంసార్"— రెండుచేతుల్లోనూ పళ్లేలూ కప్పులూ పుచ్చుకుని అలవోకగా అరవైమైళ్ల స్పీడులో వడిచే హోటల్



సర్వర్‌లా—రెండుచేతుల్తో 'ప్యాడ్'లు తీసికొస్తూ! చెప్పేడు ఖాశిం. అతను మా 'క్లాస్ ఫోర్' మాట్లాడే తీరులో మాత్రం క్లాస్—ఏ—వన్!

అంతేకాదు. అతను వేషభాషల్లో కూడా ఏ—వన్నే! అతనెప్పుడూ టెర్లిన్ దుస్తులే ధరిస్తాడు. అతనిచేత యూనిఫారమ్ ధరింపజేసే ఆఫీసర్లు మా ఆఫీసులో లేరు. ఎప్పుడో ఏడాదికోసారి. 'ఇన్‌స్పెక్షన్' అని వో తిరుణాల జరుగుతుంది. ఆ సందర్భంలో మా ఆఫీసరు ఖాశింని పిల్చి, "చూడు ఖాశిం, ఇవ్వాళ్ట కొక్కరోజు 'యూనిఫామ్' వేసుకు రాగలవా?" అని అడుగుతాడు. అవును— మా ఆఫీసరు ఇలాంటి వ్యవహారాల్లో చాలా మర్యాదస్థుడు లెండి. "నాకేం అభ్యంతరం లేదు సార్ కాని వాటికి బటన్స్ ఇప్పించండి" అంటాడు ఖాశిం. అంతే దాన్తో ఆఫీసరుగారి మాటపడిపోతుంది. ఆ బటన్స్ స్టేషనరీ డిపార్ట్‌మెంట్‌లో వుండవు. ఇచ్చిన బటన్స్ ఏమైపోయినై అని అడగలేడు ఆఫీసరు!

ఖాశింకి డిపార్ట్‌మెంటులో ఉండటమంటే గొప్ప కష్టం. అక్కడ చాలా ఇరుగ్గా, చీకటిగా వుంటుందతనికి. వరండాలో అయితే కావలసినంత గాలీ, వెలుతురూ. ఆఫీస్ పనికోసం వచ్చే 'విజిటర్స్ రూమ్' అక్కడేవుంది మరి!

ఒకసారి నేనిలాగే జోక్‌చేశాను. అతను సీరియస్‌గా అన్నాడు, "ఏం గాలీ, వెలుతురూ సార్. అందరం పంచుకుంటే ఆఁ— ఎంతుంటుంది—నావంతు రోజుకోపది." అవును పాపం—వరండా ఇంకొంచెం విశాలం కావాలి. 'ధరలు పైపైకి ఎదుగుతున్న కొద్దీ, ఇలాంటి వరండాలు విశాలం కాక తప్పదు మరి'— అంటూ వుంటాడతను.

'ప్యాడ్'ని టేబుల్‌మీద విసిరేసిన శబ్దానికి త్రుళ్ళిపడిలేచేను.

'చేంబర్స్'లోకి నడిచేను.

"రూల్స్ పాటించమని మీకెన్నోసార్లు చెప్పేను. ఈ ఫారమ్‌మీద పార్టీ సంతకంలో చాలా తేడా వుంది. మీరు దీన్నెలా 'పాస్' చేస్తున్నారో నాకర్థం కావటంలేదు. రేపేదన్నా వస్తే నన్నిరికిద్దామనా? ఇలాంటివి నేను చూసుకుంటున్నాను కనుక, కటకటాలు చూసే అవసరం కలగటంలేదు. లేకపోతే సరాసరి శ్రీకృష్ణ జన్మస్థాన ప్రాప్తి. ఆ—" గుక్కతిప్పుకోకుండా చెప్పేశాడు.

ఆయన అంతేలెండి. ఎవరితో ఎలా మాట్లాడాలో ఆయనకు బాగా తెలుసు. నిజానికి కరిగిన కొవ్వుతోనూ, మైనంతోనూ ఆడుకోవటం చాలా బాగుంటుంది కాదుటండీ!

నేను కుర్చీలో కూర్చుని ఆయనవైపుచూసేను.

బట్టతల నిగనిగలాడుతోంది. నూనెతో కలిసిన చెమట కుడివైపు చెంప మీదికి నెమ్మదిగా జారుతోంది. ఆయనమొహమంతా కందిరీగలు కుట్టినట్టుందసలు. నుదుట పైసా వెడల్పున కాలిన మచ్చ. పెదిమల్ని వెనక్కూముందుకూ ఆడిస్తూ గడ్డం ఎగరేస్తూవుండటం ఆయనకదోవింత అలవాటు. నిముషానికోపదిసార్లన్నా అవలాకదుల్తూ వుంటాయి. ఆయన్ని ఆ భంగిమలో చూస్తుంటే

## ఒక్క మనిషి నవ్వడేం?

అప్పుడే ఎవడ్నో పొడిసేసొచ్చిన హంతకుణ్ణి చూస్తున్నట్లుంటుంది.

"మాట్లాడరేవండీ—" మొహం కందలుచించుకోవడమంటే ఇదే కాబోలు! "మీరు మాట్లాడటం పూర్తయిందో లేదోనని......"—ఇది నా నోట్లో మాట.

"పార్టీ సంతకాన్ని మన బ్రాంచి స్టాఫ్ 'ఐడెంటిఫై' చేశాడండి. అంతేగాక, సంతకంలో తేడావున్నది. ఇంటిపేరు రాయడంలోనే ఇదివరకేవో అతను "మజ్జిగ రాజారావు" అనిపూర్తిగా రాశాడు. ఇప్పుడు

### కాలిపోతున్నాను నేను

కాలిపోతున్నాను బాబోయ్
మాడిపోతున్నాను
రండి రండి రక్షించండి!
కానీ...రక్షించే ప్రయత్నంలో
ఫైరింజన్ని పిలవకండి
ఆదుకునే నెపంతో
యేంబులెన్సును రప్పించకండి
ఎండలకన్నా ఎక్కువగా
మండే ధరలలో కాలిపోతున్నాను నేను
ఉద్యోగంకోసం తిరిగి తిరిగి
నా కాళ్లు కాలిపోతున్నాయి.
కడుపులోని పేగులన్నీ
ఆకలికి మాడిపోతున్నాయి
మానవత్వమున్న మనుషుల్లారా
రండి రండి! రక్షించండి!
నాకాలికి మూన్ "లేందర్" కొనివ్వద్దు మీరు
నా కడుపుకి గోల్డ్‌కోయిన్
యేపిల్ జ్యూసివ్వక్కరలేదు
కానీ...నాకూ నా వాళ్లకీ
ప్రతిపూటా గుక్కెడు గంజిప్పించండి
అదీ పూరికేవద్దు
నాకో పనిప్పించండి
నా డిగ్రీ విలువ నిలబెట్టండి
నావల్ల దాన్ని కాలిపోనివ్వకండి!

—ఆదూరి సీతారామ్మూర్తి.

"యం. రాజారావు" అని సంతకం చేశాడు. పైగా ఆ 'యం' అనే అక్షరం సరిపోతుంది. అందుకని...."

నా వివరణని మధ్యలోనే త్రుంచేస్తూ, "నా, గా.నో. బిల్ త్రిప్పిపంపించండి" అన్నాడు.

"అది అన్యాయం సార్" టక్కున వచ్చేసిందిమాట.

"ఆఁ ....అన్యాయమా?" కళ్ళు పెద్దవి చేసి గుచ్చి గుచ్చి చూస్తూ అడిగేడు, "మీ వుద్దేశ్యమేవిఁటి? నువ్వొక్కడివేటయ్యా—న్యాయ పాలకుడివి. నీతులు చెప్పక చెప్పింది చెయ్యండి" ఫైల్లో ఏదోగీకి నాముందు విసిరేడు.

నిజఁవే. కొంతమందికి నీతులుచెప్పి లాభంలేదు. గోతులు తీసి, "జా...జ్జా...జ్జా..." అంటూ లాలనగా పిల్చి వాటిల్లో తోసి; పైన వో బండెడు మట్టి పోసి పాతేస్తేనే గానీ ఇంచక్కా బుద్ధిరాదు. నాకు ఆయన నిజస్వరూపం తెలుసు. బిల్‌తాలూకు పెద్దమనిషి ఎవడోవాడు ఆయన దర్శనం చేసుకోకపోతే చాలా చిరాకు మా మేనేజరుకి. అలాంటి పెద్దమనిషి వచ్చి తన ప్రక్కన కూర్చుంటే బిల్‌లో చాలా లోపాలున్నట్లూ, అయినా తాను వాటన్నింటినీ త్రోసిరాజంటూ బిల్‌పాస్ చేసి మహోపకారం చేస్తున్నట్టూ—కంచుకంఠంతో "సొన" మొదలెట్టాడు మేనేజరు. అవతలివాడు వీరి మహోదారబుద్ధికి ఎంతగానో సంతోషపడిపోయి, వీరికి జీవితాంతం ఋణగ్రస్థుడై పోయినట్లు మొహంపెట్టి మొహమాటపడిపోతుంటే వీరికీ, వీరి "అహం"కి బోల్డంత సంతృప్తి. ఆనక వీరు వారితో "తిరుపతి ప్రయాణం పెట్టుకున్నామండీ—ఫామిలీతో. కారుకోసం చూస్తున్నాను..." అంటూ నసుగుతారు. వారు కుక్కిన పేనులా లోలోపల ఏడుస్తూ, పైకి భోళాగా నవ్వుతూ, "అంత ఇబ్బందెందుకుసార్...మన కారుంది గదా—నేను పంపుతాను. ఎప్పుడో చెప్పండి" అని ఆప్యాయంగా అడుగుతాడు. వీరి ముఖం, మబ్బు విడిచిన చంద్రుడిలా మారుతుంది.

నేను తన వైపు ఇంకా అలా చూస్తూకూర్చుని వుండటంతో అసహనంగా ఫైలు నాముందు నెట్టి "తీసుకువెళ్ళండి" అన్నాడు.

ఫైలుని కొంచెం ప్రక్కకిపెట్టి "థాంక్యూ" అంటూ కుర్చీలో నుంచి లేచేన్నేను. దాన్ని ప్యూన్ ద్వారా పంపమని చెప్పక చెప్పిన నా చర్యకు విస్తుపోయి, ఆ క్షణంలో మరో పదిసార్లు ఎక్కువగా పెదిమలు కదిలించుకున్నాడు మేనేజరు.

"పిల్చింది ఎందుకో తెలిసిందా?" సీట్లో కొస్తుంటే అడిగేడు బాబ్జి. భార్య సంతకం వున్న "విత్‌డ్రాల్" ఫారమ్ పూర్తి చేస్తున్నాడతను.

సమాధానం చెప్పాలనిపించలేదు. నేను నా సీట్లో కూర్చున్నాను.

క్షణాల తరువాత నా వైపు గుచ్చి గుచ్చి చూస్తూ మళ్ళీ అడిగేడు, "ఎందుకోయ్ పిల్చింది"

"సోదడుగు తెలుస్తుంది" అనబోయేను, కానీ అనలేదు. నవ్వొచ్చింది. సన్నగా నవ్వేను.— అదే సమాధానమన్నట్టు. అతను ముఖం ముడుచుకున్నాడు.

"ఏ విటంటీ—సత్యంగారూ—ఈ బ్రహ్మరాత?"


(వచ్చావా మహాతల్లి, రా. నువ్వూ ఇదే వరస—మున మున, పెటపెట—పుట్టి మునిగిపోయినట్టు. పువ్వులాంటి ఆడపిల్లవుగదా—అందునా పచ్చగన్నేరు పువ్వులాంటి పిల్లవే—ఇంచక్కానవ్వుతూ, త్రుళ్ళుతూ ప్రసన్నంగా ప్రబంధ నాయికలా వుండరాదూ. ఎందుకిలా చిరచిరలాడుతూ రుసరుసలాడుతూ వుంటావ్? బ్రహ్మరాతే కారణమేఁవో! వయసొచ్చినా పెళ్ళికాకపోవటం వల్ల ఏదో అసంతృప్తి ఎదిగి ఎదిగి ఇలా చిర చిరలాడేటట్టు చేస్తుందిట. అంతేనా, శకుంతలా నీ అవస్థ)

"ఏవిటాలా చూస్తారు?"

కళవళ పడ్డాను. తేరుకుని, "బ్రహ్మరాతమారదు కదండీ" అన్నాను సన్నగా నవ్వుతూ.

శకుంతల మొహంచిట్లించుకుంది. లోలోపల

# ఒక్క మనిషి నవ్వడేం ?



మెటికలు కూడా విరుచుకుని వుండిపుంటుంది. "వేదాంతం చాల్లెండి"అని సగివంకరలు తిరిగి, "ఇన్ని కొట్టివేతలూ, బాణం మార్పులూ, సున్నాలూ ఇంటూ గుర్తులూనా? ఎప్పుడైనా శైపిస్టునను కున్నారా లేదా ? నాకూ 'వర్క్‌లోడ్' వుంది. మీ ఉత్తరం ఒకటొచ్చిందంటే ఆ వేళ నాలుగు 'డిస్పోజల్స్' పడిపోతాయ్‌నాకు."

"శకుంతల గారూ—మీరే చెప్పండి. సజ్జలు తిని జొన్నలు విసర్జించే కోళ్ళుంటయ్యా?"

శకుంతల చాలా ఆతృతగా ముఖకవళికలుమార్చింది "అంటే"అని రెట్టించింది.

"చిన్నప్పట్నుంచీ అలవాటైన రాత. ఇప్పుడు మారుతుందా"

"మారదుగానీ—ఈ వాక్యం ఎక్కడ తగ లెయ్యాలో చెప్పండి" అని "తలపగిలి పోతోంది" అంటూ సుతారంగా కణతలు నొక్కుకుంది.

నేను ఆమె వైపు పరీక్షగా చూస్తున్నాను. ఎర్ర వాయిల్‌చీర, నల్లజాకెట్‌లో ఆమె ఆకర్షవంతంగా వుంది. ఒక ప్రక్కకి తిరిగి నుంచుని వుండటం వలన యువ్వనం ప్రకృతిలో కలుస్తోంది.

"సత్యంగారూ—"ఆమె కొట్టినట్టు అరిచింది పైట సరిచేసుకుంటూ.

ఉలిక్కి పడ్డాను. "మేనేజరు నెత్తిన తగ లెయ్యండి" తపీమని సమాధానం చెప్పేను. శకుంతల కనీసం తనలోతానన్నా నవ్వుకుని వుంటే బాగుండేది. ఉఁహూ— ఏ భావమూ వ్యక్తంకాని ముఖంతో విసవిసా వెళ్ళిపోయింది.

జోక్‌ని ఆనందించటం తెలియని మనుషులు!

నేను అలాగే చూస్తూ కూర్చున్నాను."ఉద్యోగినులు — పెళ్ళికాని యువతులు" 'సమస్యలు—సమాజం' నా బుర్రలో తిరగసాగేయి.

"నేను మీకు చాలాసార్లు చెప్పేను. నా వ్యవహారాల్లో తల దూర్చవద్దని"రంగనాధంవచ్చేడు.

రంగనాధం వచ్చేడంటే—మేనెలలో (ప్రత్యేకించి బందర్లో)తుఫానొచ్చినట్టు, రంగనాథం వచ్చేడంటే—బాగా కాలిన పెనం మీద నీళ్ళు చల్లినట్టు, రంగనాధం వచ్చేడంటే— తెలుగు సినిమాలో నేపథ్య సంగీతం వచ్చినట్టు.

"నేను పనిచెయ్యటంలేదని రిపోర్ట్‌చేస్తావా? నిన్నగాక మొన్నొచ్చావ్—ఏమిటి నీ ధైర్యం ? అసలు నేనెందుకు పని చెయ్యాలీ అని అడుగుతున్నానయ్యా. చెప్పు. సమాధానం చెప్పవయ్యా. ఇరవై నాల్గేళ్ల సర్వీసున్న 'సీనియర్ మోస్ట్'ని నాకా తుక్కుసీటు అంటగట్టాడా ? అందులోనూ ఆసీటు కూడికలూ, తీసివేతలూ వేయటానికి ఫస్ట్‌ఫారమ్ వాణ్ణి చూసుకుంటే పోయేదిగా.చీ. చీ. ఏం మేనేజుమెంటు? వీళ్లకి పని చెయ్యమని ఎవరయ్యా చెప్పింది ? స్టేట్‌మెంటుకు ఫిగర్స్ ఇవ్వలేదనేగా నీ ఫిర్యాదు. అసలీ నెల ఇవ్వనయ్యా ఆ. అంతే... పోయి మళ్లీ డైరెక్టరుతోనో, మేనేజరుతోనే చెప్పుకో. ఏం చేస్తారో నేనూ చూస్తాను..." దుమ్ము లేపుకుంటూ వెళ్లిపోయాడు రంగనాథం.

"అసలీనెల ఇవ్వనయ్యా" అన్న అతనిమాటలు గుర్తుకొచ్చేయి. ఇవ్వనుగాక ఇవ్వను—అనవయ్యా స్వామీ మధ్య నాదేం పోయింది. పైవాడు పిలిచి అడిగినప్పుడల్లా నీఘనతే చెప్తూ వుంటాను.

రంగనాథం ఉద్యోగుల్లోని అసంతృప్తికి నిట్ట నిలువు నిదర్శనం అతను ఆఫీస్ టైమ్‌లో ఎక్కువ భాగం అగాథాక్రిష్టి, ఎరల్‌స్టాన్లీ గార్డెనర్—లని చదువుకుంటూ వుంటాడు. మిగిలిన కొద్ది కాలాన్నీ చక్కగా 'క్యాంటీన్'లో గడుపుతాడు. అది ఇతనికి రీడింగ్‌రూమ్‌గా ఉపయోగపడుతుంది. దినపత్రిక తీసుకుపోయి దాన్లోని ఏ అక్షరమూ వదలకుండా చదివే కార్యక్రమం అక్కడ సాగిస్తాడు రంగనాథం. అతనికి 'జూనియర్స్'ని చూస్తే ఆవకాయకలిపిన చేతులు మండినట్టు ఒకటేమంట! అంచేతఆయన మొహం ఎప్పుడూ ఎర్ర కిరసనాయిల్ బుడ్డిలాగే వుంటుంది.

రామూర్తి—ట్యూషన్‌మాస్టర్ రామూర్తి !

బాబ్జి—భార్యవ్యాపారానికి ప్రత్యేకాధికారి బాబ్జి !

ఖాశిం—ఆఫీసు ఇరుగ్గా తోచే ఖాశిం !

మేనేజర్—పెదిమలు కదిలించేరూల్‌ని ఖచ్చితంగా పాటించే మేనేజర్ !

శకుంతల — యువ్వనాన్ని ప్రకృతిలో కలుపుతున్న శకుంతల !

రంగనాథం—'ఫ్రస్ట్రేటెడ్' సీనియర్ మోస్ట్' రంగనాథం !

ఒక్క మనిషి నవ్వడేం ?

ఒక్క మొహమూ మందారంలా వికసించదేం ?

బ్రతుకు బరువులూ, బాధ్యతలూ, బాధలూ వీళ్లందర్నీ యంత్రాలుగా, నిరాశకు నిలయాలుగా మార్చి వేసినయ్యా ? అయితే, ఆ బాధలూ, వ్యధలూ వీళ్ల కొక్కళ్ళకేనావుంది ?

సాయంత్రం దాకా ఆలోచిస్తూనే వున్నాను వీళ్లందర్నీ గురించీ.

బెల్ మ్రోగింది. గేటుదాటి ఇవతలికి వచ్చేను.

బారులు తీర్చి వచ్చేస్తున్న వీర సైనికులు ఎదురయ్యారు.

అప్పుడే విరిసిన పువ్వుల్లాంటి వాళ్లు, అప్పుడే కురిసిన వడగళ్లలాంటివాళ్లు, అప్పుడే పులు గడిగిన ముత్యాల్లాంటివాళ్లు అంతా పదేళ్లలోపు పిల్లలు అందరివీ ఒకటేరకం దుస్తులు, అందరి చేతుల్లోనూ ఒకేరకం పెట్టెలు, అందరి మొహాల్లోనూ ఆనందపు పారిజాతాలు, అందరి కళ్లల్లోనూ అమాయకత్వపు కలువరేకులు.

నేను వివశుణ్ణయ్యాను. నామనస్సంతా ఏదో హాయి నింపుకుంది. మంచుపల్లకీలో వూరేగుతున్నట్టనిపించింది. భావిభారత పౌరులు. రాబోయే వీళ్ల తరం కూడా వీళ్లన్నంత అందంగా, ఆహ్లాదకరంగా వుండాలి !

—ఆ రోజు రాత్రి,

చాలాప్రొద్దుపోయేవరకూ నాకు నిద్రపట్టలేదు. కళాకాంతీ లేని ఆఫీసు వాతావరణం, మొహాల్లో ఏ కోశానా నవ్వులేని ముసురు మనుషులు, హాసమూ, దరహాసమూ, ఏవికాసమూ ఎరుగని మనసులు వాళ్లందరి మునమునలు, పెటపెటలు—ఇవన్నీ తలపుకురాసాగేయి. ఆ తర్వాత అప్పుడే విరిసిరినపూలు, అప్పుడే కురిసిన వడగళ్లు, అప్పుడే పులుగడిగిన ముత్యాలు కళ్లముందు మెదిలేయి. బారులుతీరి వచ్చేస్తున్న బాలవీరులే మదిలో నిలిచేరు.

మర్నాడు,

ఆఫీసుకు వెళ్లేనన్నమాటేగానీ మనసు మనసులో లేదు పనిచేయ మనస్కరించటంలేదు.

పన్నెండయింది.

రామ్మూర్తి డైరెక్టరు గదిలోనుంచీ బయటికొచ్చి, అందరివైపూ అదోలా చూసి తనసీట్లో కెళ్లి కూర్చున్నాడు. అతనివెనగ్గా ఖాశింవచ్చి, "రామూర్తి గారికి ప్రమోషన్ వచ్చిం"దంటూ వో ప్రకటన చేశాడు.

నేను చాలా హడావుడిగా లేచి గబగబారామూర్తి దగ్గరసా వెళ్ళి అభినందించేను. "చాలా సంతోషంగావుంది రామ్మూర్తిగారు. కంగ్రాచ్యులేషన్స్" అని నిండుగా నవ్వుతూ చేయందించేను.

అతను నావైపు నిర్వేదంగా చూసేడు."దట్సాల్ రైట్'అని ముభావంగా అని ఏదో ఫైల్లో తల దూర్చేడు.

నేను గతుక్కుమన్నాను. రామ్మూర్తినిచూస్తుంటే మా చెడ్డ కోపం వచ్చింది. "వోరి నీ మొహం మండ. ప్రమోషన్ వచ్చిందన్నా నీ మొహంలో కళ రాలేదు. ఇదేం మనిషివిరా !'

వచ్చి నా సీట్లో కూర్చున్నాను. అప్పటికి తెలిసింది నాకు ఈ వార్త ఎవ్వరిలోనూ ఏ విధమైన ఉత్సాహాన్ని, సంతోషాన్ని, సంచలనాన్నీ కలిగించ లేదనీ, ఎక్కడివాళ్ళక్కడ కూర్చుని మామూలుగా మొహాలు మాడబెట్టుకునే వున్నారనీను. ఈ జనం తరహాకీ, తత్వానికీ ఆశ్చర్యం, బాధ కలిగేయినాకు

ఆ వేళ సాయంత్రమే రామ్మూర్తిని అభినందిస్తూ పార్టీ జరిగింది. ఏదో 'తప్పనిసరి తద్దినం పెట్టినట్టు సాగిపోయింది. తతంగమంతా. మా మేనేజరు, డైరెక్టరు, మరో ఆఫీసరూ మాట్లాడేరు. మాట్లాడేరనేకంటే, పెదవులు కదిలించి మొహాన్ని నవ్వుసు పులుముకున్నారంటే బాగుంటుంది మా ఉద్యోగి బృందం మాత్రం పత్లేరు కాయల్లా మొహాలెట్టుకుని కూర్చుండి పోయారు.

ఈ సంఘటనతో మనసంతావికలమై పోయిందినాకు.

(45వ పేజీ చూడండి)

## ఒక్క మనిషి నవ్వడేం ?

(16 వ పేజీ తరువాయి)

మరో వారానికి రంగనాథంకి బదిలీ అయింది లతని పీడో క్లబ సమావేశం కూడా ఎన్నో వెర్రి బాగుల వాడిగా నిరూపించింది కారణం — ఆ వేళ నేను మావాళ్ళందరినీ నవ్వించి తీరాలని నిశ్చయించుకుని, విఫలుణ్ణి కావటమే!

వీటన్నిటికంటే నన్ను పిచ్చెంక్కించేసిన సంఘటన గురించి చెప్తాను

రంగనాథంకు బదులుగా గుంటూరు నుంచి చలపతి వచ్చేడు అతనికి సీట్లో పనిగురించి తెలియజేసే బాధ్యత నా మీద పడింది రెండు రోజులు అతను నా ప్రక్కనే కూర్చున్నాడు నేను ఎన్నెన్ని విషయాలో మాట్లాడేవాణ్ణి ప్రసంగ వశాత్తూ నా వ్యక్తి గత చరిత్రా కొంత చెప్పేను అతన్ని గురించి విచారించేను కాని, చలపతికి మాత్రం — "ఆ — వూ" లు తప్ప సమాధానాలుండేవి కావు కొత్తగిదా కొంచెం "రిజర్వ్‌డ్"గా వుంటున్నాడనుకున్నాను

మరో పది రోజులు గడిచేయి.

ఓ రోజు ఆఫీసుకు రాగానే — ఆ నాడు ఎందుకో నన్ను కలిగించిన — దినపత్రికలోని విశేషాలు చలపతితో ముచ్చటించసాగేను నేను రెండు క్షణాలు మాట్లాడిన తర్వాత అతనన్నాడు, "సత్యంగారూ నాకు ఇలా మాట్లాడుతూ వుండటం యిష్టం లేదు"

నేను విస్తుపోయేను మరేమీ మాట్లాడలేక పోయేను

అంతే —

ఆ నాటి నుంచి నాలో తీవ్రమైన ఆలోచన బయల్దేరింది నా జీవితం ఇరుకైపోతున్నట్లు, నా బ్రతుకు గూటిలో చీకటి పరుచుకుంటున్నట్లు, నా ఆయు ప్రమాణం తగ్గిపోతున్నట్టు! బాధఎక్కువ కాసాగింది

ఆ సాయంత్రం ఇంటినుంచి ఉత్తరం వచ్చింది నాకు

అమ్మకు దగ్గుతెరలో రక్తం పడుతున్నట్టూ, తమ్ముడు కాలేజీకి వెళ్ళటం లేదనీ, చెల్లెలు శాంతకు మాట్లాడిన సంబంధంవాళ్ళు అమ్మ జబ్బు తెలుసుకుని — తమకీ సంబంధం వద్దన్నారనీ చివర్లో నాన్న వ్రాసేడు — "నువ్వు ఎప్పుడు రమ్మంటావో రాస్తే — అందరం వస్తాము త్వరలో సమాధానం రాయగలవు" అని


రెండు రోజుల తర్వాత నాన్న కోరిక ప్రకారం ఆయనకు సమాధానం రాసేను

— నేనిప్పుడు ఒక ఇంగ్లీషుమీడియం ప్రైమరీ స్కూల్లో టీచర్ని!

నాముందు రోజుల్లా పవరత్నాలు రాశిగా రాలుతూ వుంటాయి!!




డా కె. వి. కె రావ్, B A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్రనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీయ ఔషధములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు

రావూస్ క్లినిక్

టవిరోడ్, తెనాలి ఫోన్ 700

SUVARNA



దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత డి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్


మద్రాసు—17



ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన,బాధతోకూడిన,లేక ఆగిపోయినబహిష్ఠకుదేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




1 అన్నిసంసర్గములలోను శీఘ్రముగాను ఫలితమును గాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

FULL COURSE 28 TABLETS Rs 11/-
HALF COURSE 14 TABLETS Rs 6.50

ప్రతిచోట దొరకును

Mfrs SEENU & Co, MADRAS-81

Avilable at all leading Chemists & Druggists.



మూడు వందలు లేక నాలుగు వందలతో కుటీర పరిశ్రమ

జీవితానికి కావలసిన అత్యవసరమైన వస్తువుల ధరల పెరుగుదల మూలంగా బీద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రస్తుత వృత్తితోపాటు సహాయకారిగా ఏదో పని ప్రారంభం చేయనిదే జీవితాన్ని నెట్టుకురావడం కష్టం తెలుగుభాషలో రెండు పుస్తకాలు ఎన్నిసార్ ప్రచురణ చేసి మార్గం చూపారు కుటీర పరిశ్రమలద్వారా ఏ విధంగా లాభాలు పొందవచ్చో వివరంగా వ్రాయబడినవి స్త్రీలు, పిల్లలు ఈ పరిశ్రమలు తేలికగా నడపగలరు ముడి సరుకు, మెషినరీ సంభరములున్నవి పుస్తకం పేరు "ఆధునాతన కుటీర పరిశ్రమలు" పేజీలు 640 వెల రు 23/- "అన్ని చేతిపనులు" పేజీలు 464 వెల రు 20/- సరికొత్త కుటీర పరిశ్రమ సంగ్రహము పేజీలు 1048 వెల రు 26/- పోస్టేజి రు 4-00

Cottage Industry (PWT-2) P B 1262, Near Red Fort and Subhash Marg Behind Recruiting office, DELHI-6, Phone 262835





కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి

"మేల్ మాయిల్ మందు"

తెల్లరంగు, ఎర్రరంగు, పొడలు, దద్దుర్లు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు విసుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P O) N A Dt